# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు మూడు రంగుల జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, పోలీస్‌స్టేషన్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు, వివిధ పార్టీ కార్యాలయాలు, సంఘాల భవనాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

**సాక్షి యూనిట్ ఆఫీస్‌లో**

**తిమ్మాపూర్**: తిమ్మాపూర్‌లోని 'సాక్షి' యూనిట్ ఆఫీస్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో బ్రాంచి మేనేజర్ వైద శ్రీనివాస్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రొడక్షన్ ఇన్‌చార్జి బి.ఓంప్రకాశ్, తిమ్మాపూర్ విలేకరి బత్తుల రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.


చొప్పదండి: జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అధికారులు, తదితరులు


హుజూరాబాద్: జెండా ఎగరేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి


సాక్షి కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్


మానకొండూర్: గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద


ఇల్లందకుంటలో ప్రత్యేక వేషధారణలో విద్యార్థులు


చిగురుమామిడి తహసీల్దార్ కార్యాలయం ఎదుట


మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో..


రామడుగు: సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రావు


జమ్మికుంట: జెండా ఎగురవేస్తున్న సీఐ రామకృష్ణ


తిమ్మాపూర్ ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో జెండా వందనం, ఎస్సార్ కాలేజీలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి




జి.వెంకటేశ్వర్లు, డీఆర్‌వో; ఎం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్; వి.శ్రీనివాస్‌గౌడ్, డీవైఎస్‌వో; విజయభారతి, ఏడీ, మత్స్యశాఖ

## ఉత్తములకు ప్రశంసలు

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, ఉద్యోగులకు శుక్రవారం కరీంనగర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పురస్కారాలు అందజేసి ప్రశంసించారు. కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


జి.వీరారెడ్డి, ఆసుపత్రి సూపరింటెండెంట్; రమేశ్, అసిస్టెంట్ ప్రభుత్వ ప్లీడర్


విజయకుమార్, ఏసీపీ; ఎస్.ప్రణతి; ఎం.మాదేల్లు; టి.శ్రీనివాస్; బి.అనిల్‌కుమార్


టి.అరుణాదేవి; బి.లక్ష్మారెడ్డి; ఎం.కన్యాకుమారి; డాక్టర్ వి.శ్రీనివాస్; నిఖిలారెడ్డి


డాక్టర్ పి.సునీత; నేరెళ్ల వేణుగోపాల్; బి.శ్రీనివాస్; డాక్టర్ ఏ.కౌటిల్య; బతుకమ్మ


బి.ప్రభావతి; జె.హరికృష్ణ; ఈ.పైడితల్లి; జె.కిరణ్మయి; బి.రవళి


సబితాకుమారి; సిహెచ్ శ్రీమతి; ఏ.ప్రియాంక; రేండ్ల కళింగశేఖర్; జె.రమేశ్


ప్రభాకర్‌రావు; సిద్ధం నాగలక్ష్మి; మధురిమ; ఎన్.శ్రీనివాస్; రవీందర్‌రెడ్డి


కె.రవీందర్‌రెడ్డి; ఎం.సత్తయ్య; గయాజొద్దీన్; స్వప్న; దేవరకొండ రవీందర్

## క్లుప్తంగా

### మైక్‌సెట్ వితరణ


మైక్‌సెట్ బహూకరిస్తున్న దాత చక్రధర్

**హుజూరాబాద్‌రూరల్**: మండలంలోని సిర్సపల్లి గ్రామం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలకు పలువురు దాతలు చేయూతనందించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తూముల చక్రధర్‌రావు రూ.25 వేలు విలువ చేసే మైక్‌సెట్‌ను పాఠశాలకు వితరణ చేశారు. గసిరెడ్డి సదాశివరెడ్డి గతేడాది పది ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఇద్దరికి వెయ్యిరూపాయల చొప్పున అందజేశారు. అలాగే మండల ఉత్తమ రైతు వెంకట్‌రెడ్డి పాఠశాల అభివృద్ధికి రూ.రెండువేలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు వీడెపు శ్రీనివాస్, రజిని, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

### చెక్కులు పంపిణీ


చెక్కులు పంపిణీ చేస్తున్న గీకురు రవీందర్

**చిగురుమామిడి**: మండల కేంద్రంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, డీసీసీ ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ కనకయ్య, నాయకులు బెజ్జంకి అంజయ్య, పెసరి శ్రీనివాస్, కోనేటి రాములు నాయకులు పాల్గొన్నారు.

### కేంద్రం సహకరిస్తలేదు


మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

**సైదాపూర్**: గతేడాది వానాకాలం కంటే ఈసారి రెట్టింపు యూరియా వచ్చిందని సైదాపూర్ సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి అన్నారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. ఈ ఏడాది సాగు తక్కువగా ఉందని, కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు సహకరించడంలేదన్నారు. శాటిలైట్ ద్వారా పంటల సాగు వివరాలు, ఎరువుల వాడకంపై సర్వే జరగనుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్, మాజీ సర్పంచులు గుండారపు శ్రీనివాస్, కొండ గణేష్, కూతురు విద్యాసాగర్‌రెడ్డి ఉన్నారు.




## యూరియా రైతుల క్యూ

**మానకొండూర్**: గన్నేరువరం మండలం గుండ్లపల్లిలో యూరియా కోసం రైతులు శుక్రవారం బారులు తీరారు. సకాలంలో యూరియా లభించక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు సరిపడా యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతుల ప్రదానం


చొప్పదండి: ప్రోత్సాహకం అందిస్తున్న మంత్రి, కలెక్టర్


మానకొండూర్: ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

**చొప్పదండి**: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి టి. విష్ణువర్ధన్ జిల్లా స్థాయిలో ఎంపీసీలో మొదటి స్థానం సాధించాడు. మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా శుక్రవారం రూ. పదివేల ప్రోత్సాహకం అందుకున్నాడు. 979 మార్కులు సాధించాడని కళాశాల అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో బోధన జరుగుతుందని ప్రిన్సిపాల్ శరత్ తెలిపారు.

**మానకొండూర్**: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ (బాలురు)లో గతేడాది పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రిటైర్డ్ ఆర్డీవో నూనె వెంకన్న జ్ఞాపకార్థం ఆయన కొడుకు నూనె విజయ్‌కుమార్ విద్యార్థులకు కె.శివసాయి, వరుణ్‌సందేశ్ కె. రాజు, ఇ. శ్రీశాంత్, సోఫియా, ఫాతిమా, జోహా ఫా తిమాకు రూ.15 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు .

**హుజూరాబాద్**: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పనిచేస్తున్న టీచర్ స్వరాజ్యం కొడుకు శ్రీకాంత్ 2024–25 విద్యా సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించాడు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని నగదు బహుమతి ప్రదానం చేశారు. 524 మార్కులు సాధించిన వర్షిణికి రూ. 5 వేలు, 521 మార్కులు సాధించిన మేఘనకు రూ.4 వేలు, 504 మార్కులు సాధించిన నిఖిత, వైష్ణవికి రూ.2500 అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తిరుమల, ఉపాధ్యాయులు ఉన్నారు.


హుజూరాబాద్: నగదు ప్రోత్సాహకం అందుకున్న విద్యార్థులతో, ఉపాధ్యాయులు

### వొడితెల ప్రణవ్ జన్మదిన వేడుకలు

**హుజూరాబాద్/జమ్మికుంట/ఇల్లందకుంట**: ఇల్లందకుంటలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌బాబు జన్మదిన వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. హుజూరాబాద్ అంబేడ్కర్ చౌరస్తా వద్ద ప్రణవ్ కేక్ కట్ చేశారు. సింగాపూర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీచౌక్ వద్ద నాయకులు ప్రణవ్‌ను గజమాలతో సత్కరించారు. వేద పండితులు, మతపెద్దలు ఆశీర్వాదం అందించారు. శ్రీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో దేశినికోటి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

## ఫ్లెక్సీ తొలగింపుపై పోలీసులకు ఫిర్యాదు

**జమ్మికుంట**: పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్‌బాబు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని తొలగించారు. దీంతో మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న, పాలక వర్గం శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మార్కెట్ చైర్ పర్సన్‌గా ఎస్సీకి చెందిన వ్యక్తి కావడంతో కులవివక్షతో కొందరు పనిగట్టుకొని ఎదుగుదల ఓర్వలేక పాలక వర్గం ఆత్మగౌరవాన్ని చిన్నచూపు చూస్తూ తొలగించారని విచారణ చేపట్టి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హుజూరాబాద్**: పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఏఈ ఎం. శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

**వీణవంక**: మండలంలోని పోతిరెడ్డిపల్లి, వీణవంక, బేతిగల్ గ్రామాల్లోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏఈ సురేశ్ తెలిపారు. వీణవంక, పోతిరెడ్డిపల్లి సబ్‌స్టేషన్‌లో ఉదయం పది గంటల నుంచి 11.30 గంటల వరకు, బేతిగల్ సబ్‌స్టేషన్‌లో సాయంత్రం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, సబ్‌స్టేషన్ల పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భూ భారతి దరఖాస్తులు పరిశీలిస్తున్నాం

**చిగురుమామిడి**: మండలంలోని 17 గ్రామాల్లో భూ భారతీ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని తహసీల్దార్ ముద్దసాని రమేశ్ తెలిపారు. శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించిన సదస్సుల్లో 2594 దరఖాస్తులు వచ్చాయని, సుమారు 170 దరఖాస్తులను పరిష్కరించి ఆన్‌లైన్ చేశామన్నారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో పేర్ల మార్పిడి, కోర్టు కేసులు, తదితర కారణాలతో చాలా వాటిని తక్షణం పరిష్కరించలేకపోతున్నామని తెలిపారు.

## విజేతలకు బహుమతులు

**వీణవంక**: మండలంలోని మామిడాలపల్లి గ్రామంలో శ్రీరామోజు చంద్రమౌళి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి సిరిపురం రాజ్‌కుమార్ టీం, రెండో బహుమతి ఎడ్ల ప్రశాంత్ టీం గెలుచుకున్నాయి. అనంతరం చంద్రమౌళిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.

## జ్ఞాపిక బహూకరణ



**కరీంనగర్ అర్బన్**: అనాలిటిక్స్ ఇండియా మ్యాగజిన్ ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్‌ఫ్లూఎన్షియల్ పీపుల్ 2025 జాబితాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు చోటు దక్కిన సందర్భంగా శుక్రవారం టీఎన్జీవో నాయకులు మంత్రిని కలిసి జ్ఞాపిక అందజేశారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, మడిపల్లి కాళీచరణ్‌గౌడ్, సంఘం లక్ష్మణరావు, ముప్పిడి కిరణ్‌కుమార్‌రెడ్డి, నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనరసింహారావు, విజయ్, సర్దార్ హరిమేందర్ సింగ్, గంగారపు రమేష్ ప్రసాద్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, శారద, సరిత, హరిప్రియ, శైలజ, లత, దివ్య తదితరులు పాల్గొన్నారు.

## హుండీ బహూకరణ

**మానకొండూర్(గన్నేరువరం)**: గన్నేరువరం మండలం ఖాసీంపేట మానసాదేవి ఆలయానికి కరీంనగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ హారిక, అసిస్టెంట్ మేనేజర్ సతీష్, బ్యాంక్ సిబ్బంది శుక్రవారం హుండీ బహూకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, అర్చకులు అమర్నాథ్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

## లక్ష బిల్వార్చన



**శంకరపట్నం**: మండలంలోని మొలంగూర్ పురాతన శివాలయంలో శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా లక్షబిల్వార్చన కార్యక్రమంనిర్వహించారు. మహిళలు బిల్వదళాలతో ఆలయానికి చేరుకుని శివుడికి పూజలు చేశారు. ఆలయ అర్చకుడు శివకుమార్ ఆధ్వర్యంలో వివిధ పూజా కార్యక్రమాలు చేశారు.

## పదవీకాలం పొడిగింపుపై హర్షం

**జమ్మికుంట**: జమ్మికుంట పీఏసీఎస్ చైర్మన్, పాలక వర్గం పదవీకాలం పొడిగింపుపై చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో మాట్లాడారు. ఈ నెల 14వ తేదీ వరకు పదవీకాలం ముగిసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఆరునెలల పాటు పొడిగించిందన్నారు. ఆరేళ్లలో రైతులకు అన్నిరకాల సేవలు అందించామని, రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందిస్తామన్నారు. రెండు బస్తాల యూరియా సరిపోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వం యూరియా కోటాను పెంచి పొసైటీకి అందిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, సీఈవో వొజ్జె రవీందర్, పాలక వర్గంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## దుస్తుల పంపిణీ

**రామడుగు**: మండలంలోని గోపాల్‌రావుపేట మార్కెట్‌లో పని చేస్తున్న 70 మంది హమాలీలకు స్వాతంత్ర్యదినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బొమ్మరవేని తిరుమల దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పిండి సత్యంరెడ్డి, సూపర్‌వైజర్ రాజేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హరీష్, నాయకులు తిరుపతి, రమేష్, నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

**చొప్పదండి**: పట్టణంలోని పురపాలక సంఘంలో పని చేస్తున్న పారిశుద్ధ సిబ్బందికి, మంచినీటి సరఫరా సిబ్బందికి వర్షాకాలం పురస్కరించుకొని రెయిన్ కోట్‌లు, డ్రెస్సులు, సబ్బులు, కొబ్బరినూనెలు, గమ్‌షూస్, తదితరల వస్తువులను మున్సిపల్ కమీషనర్ కీర్తి నాగరాజు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్‌కుమార్, అంజయ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.

## అల్గునూర్‌లో మద్యం పట్టివేత

**తిమ్మాపూర్**: అలుగునూర్ చౌరస్తా.. పండుగ లేదు.. పబ్బం లేదు.. సెలవు లేదు.. అర్ధరాత్రి, అపరాత్రి లేదు.. అక్కడికి ఏ సమయంలోనైనా వెళ్లండి.. మద్యం దొరుకుతుంది. వైన్స్‌లో మద్యం లేకపోయినా సరే అక్కడ బెల్టు షాపులో మాత్రం మద్యం దొరుకుతుంది. ఈక్రమంలో మొదటిసారి పోలీసులు దాడులు చేసి మద్యం పట్టుకున్నారు. రూ.32వేల పైచిలుకు మద్యం సీజ్ చేసి అక్రమ దందా నడిపిస్తున్న ముంజ అంజయ్య, ముంజ లక్ష్మణ్, బుర్ర లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసినట్టు ఎల్‌ఎండీ ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. చాలా రోజులుగా అల్గునూరు చౌరస్తాలో కిరాణ షాపులు ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా అర్ధరాత్రుళ్లు మద్యం అమ్ముతున్నారని, న్యూసెన్స్ చేస్తున్నారని అన్నారు. చట్టవిరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.